నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 7 మే 2025 పేజీలు 10




సాయినగర్ గుడిసె వాసులకు

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం

▶▶ కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మధుయాష్కీ గౌడ్ ▶▶ ఎంపీ ఈటల రాజేందర్ గారితో కలిసి బాధితులతో మాట్లాడి భరోసా ▶▶ అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన సాయి నగర్ గుడిసెల ప్రాంతాన్ని సందర్శించిన ▶▶ వ్యక్తిగతంగా బాధితులకు రూ. 3000 చొప్పున ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ ▶▶ కలెక్టర్, ఆర్ డి ఓ తో మాట్లాడి తక్షణ సహాయం అందించాలని సూచన





హయత్ నగర్, మేజర్ న్యూస్: అగ్ని ప్రమాదం ఘటనలో ఇల్లు కాలి పోయి సర్వం కోల్పోయిన నాగోల్ సాయి నగర్ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద పక్కా గృహాలను కట్టించి ఇస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న ఆయన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో పేదల గుడిసెలు, ఇళ్లల్లోని బియ్యం, బట్టలు, పుస్తకాలు, గృహోపకరణాలు కాలి బూడిదైన తీరును చూసి చలించిపోయారు. కన్నీరుతో బాధితులు చెప్పిన ఆవేదనను విని వారిని ఓదార్చారు. మిగతా 2లో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను

# పెంచేందుకు కృషి

–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ఇతర చికిత్సలపై ఆసుపత్రికివచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు,సాధారణ ప్రసవాలు,నీటి కొరతలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డా. రాజేంద్రనాథ్తోకల్సి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సూపరింటెండెంట్లు,మెడికల్ ఆఫీసర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో



# మోడల్ రిజర్వాయర్గా ఉస్మాన్ నగర్ జంట రిజర్వాయర్లు

▶▶ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో వాల్వ్ నిర్వహణ
▶▶ సోలార్ పవర్తో లైట్లు, డ్రిప్ పద్ధతిలో గార్డెనింగ్ నిర్వహణ..
▶▶ ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2లో పూర్తయిన రిజర్వాయర్లు
▶▶ సందర్శించిన జలమండలి ఎండీ
▶▶ ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశం







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్–2, ప్యాకేజీ 2లో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గంలోని ఉస్మాన్ నగర్ లో నిర్మిస్తున్న 4ఎంఎల్, 2ఎంఎల్ సామర్థ్యం కలిగిన జంట రిజర్వాయర్లను ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో తాగునీటిని ఈ రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయి.. ఇప్పటికే రిజర్వాయర్ల ఇన్ లెట్, అవుట్ లెట్ నిర్మాణం పూర్తి కావడంతో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. మిగతా 2లో

### సాయినగర్ గుడిసె వాసులకు

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం





***మొదటిపేజీ తరువాయి...*** తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం చేసే విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సాయినగర్ గుడిసవాసులు అందరికీ ప్రభుత్వం అందిస్తున్న రూ. 5లక్షల ఆర్థిక సహాయంతో పక్కా ఇల్లు కట్టించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా బాధిత కుటుంబాలకు రూ. 3వేల చొప్పున వ్యక్తిగతంగా తక్షణ సహాయాన్ని అందజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు రూ.6 వేలచొప్పున నగదు, బియ్యం అందించేలా ఇప్పటికే కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్ అంగీకరించారని పేర్కొన్నారు. కానీ రూ.12 వేల చొప్పున ఇవ్వాలని కలెక్టర్ తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇల్లు నిర్మించుకునేంతవరకు తలదాచుకునేందుకు అధికారులతో మాట్లాడి స్థానికంగా ఉన్న జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో బస ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సాయి నగర్ గుడిసెలలో 620 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ, 450 మంది వరకే ఇళ్ల పట్టాలు ఉన్నాయని, వారితోపాటు మిగతా వారందరు కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామని భరోసా ఇచ్చారు. బాధితులకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ కు సూచించారు.

ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ గారితో కలిసి బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. సిపిఐ నేతలు ఈటి నరసింహ, రవీంద్రాచారి, కే చందు తదితర నాయకులు కూడా కలిసి బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మంజులా రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, నాయకులు చెరుకు చిరంజీవి గౌడ్, భవాని శంకర్ గౌడ్, విజయపాల్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, ఉరిపక్క రవి, గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కవిత తదితరులు ఉన్నారు.

# మోడల్ రిజర్వాయర్‌గా ఉస్మాన్ నగర్ జంట రిజర్వాయర్లు



***మొదటిపేజీ తరువాయి...*** ఇటీవలే ఎలక్ట్రికల్ పనులు, క్లోరిన్ రూమ్ పనులు పూర్తి చేయగా.. అంతర్గత రహదారులు, సుందరీకరణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారుల్ని ఎండీ ఆదేశించారు. రిజర్వాయర్లలో పంపు రూమ్, ఇన్ లెట్, అవుట్ లెట్ లు పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లను, కొత్త రిజర్వాయర్ల వల్ల లబ్ది జరిగే ప్రాంతాల వివరాలను, కొత్త కనెక్షన్లు.. డొమెస్టిక్, బల్క్ కనెక్షన్లు తదితర అంశాలపై ఆరా తీశారు.

ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ల సర్వీస్ ఏరియాకు సబంధించిన వాటర్ ఆడిట్ ను ప్రారంభించామని.. ప్రయోగాత్మకంగా ఈ రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తాయని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వేసుబాటు ఉంటుందని ఎండీ వివరించారు.

ఈ జంట రిజర్వాయర్ల పరిధిలో ప్రయోగాత్మకంగా డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ పై స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో లైన్ మెన్లు క్షేత్ర స్థాయిలో తిరగాల్సిన అవసరం లేకుండానే.. మొబైల్ యాప్ తో వాల్వులను నిర్వహించే విధంగా స్మార్ట్ వాల్వ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్ నెట్ ఆధారిత కమ్యూనికేషన్ తో ఆపరేట్ చేయొచ్చన్నారు. దీని వల్ల వాల్వ్ ఆపరేషన్ తో పాటు వాటర్ క్వాలిటీ, క్వాంటిటీ, క్లోరిన్ శాతం వివరాల్ని తెలుసుకోవచ్చని. ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పూర్తిగా సోలార్ ఎనర్జీని ఉపయోగించుకుని పనిచేస్తుందని వివరించారు. బ్యాటరీ బ్యాకప్ సైతం ఉండటంతో.. నిర్వహణలో పవర్ సమస్యలు ఉండవన్నారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానం ఇప్పటివరకు సనత్ నగర్ లో సమర్థంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రిజర్వాయర్ నీటి మట్టం.. క్లోరిన్ శాతము తదితర వివరాలను ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేసిన డాష్ బోర్డుకి అందేలాగా, ఒకవేళ రిజర్వాయర్ నుంచి సరఫరా చేస్తున్న నీటిలో క్లోరిన్ శాతం తగ్గితే వెంటనే సంబంధించిన అధికారులకు అలర్ట్ అందేలాగా ఆన్ లైన్ మానిటరింగ్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను అశోక్ రెడ్డి ఆదేశించారు.

వీటితో పాటు ఈ రిజర్వాయర్ ప్రాగణంలోని అన్ని లైట్లుకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగించి లైట్లు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ల ప్రాంగణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్ పనులు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకానికి నీటిని శుద్ధి చేసిన నీటిని కాకుండా భూగర్భ గల జలాలను ఉపయోగించి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో గార్డెనింగ్ నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రిజర్వాయర్లపై వివరాలతో కూడిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నీరు పొదుపు చేసి.. వృథాను అరికట్టే విధానాల గురించి రిజర్వాయర్ కాంపౌండ్ వాల్ పై నినాదాలు రాయించాలన్నారు. రిజార్వాయర్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి ఆన్‌లైన్ మానిటరింగ్ కోసం జలమండలి ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. వీటికన్నింటికీ సంబంధించిన డిపిఆర్ ను తయారు చేసి సమర్పించమని ఈ సందర్భంగా ఎండీ అధికారులను ఆదేశించారు. అనంతరం రిజర్వాయర్ల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆఫీస్ రూమ్ నిర్మాణం పనులు పరిశీలించిన ఎండీ అధికారులకు పలు సూచనలు చేసారు.

రూ.30 కోట్లతో నిర్మిస్తున్న ఈ రెండు రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే.. దాదాపు లక్ష మంది జనాభాకు శుద్ధి చేసిన తాగునీరు లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం 55 బల్క్ కనెక్షన్లు రానున్నట్లు, అందుకోసం ఇప్పటికే 22 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ లైన్లను నిర్మించినట్లు పేర్కొన్నారు.

ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 2 స్వరూపం:

ఓఆర్ ఆర్ ఫేజ్ –2 ప్రాజెక్టును మొత్తం రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టగా.. కొత్తగా 71 సర్వీసు రిజర్వాయర్లు (140.50 మిలియన్ లీటర్ల సామర్థ్యం), 2758 కిలో మీటర్ల మేర నూతన పైపు లైను నెట్ వర్క్ ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే మొత్తం 3.6 లక్షల కుటుంబాలు, 25 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది. ఓవరాల్ గా ఇందులో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీలు, 24 గ్రామ పంచాయతీలు లబ్ధి పొందుతాయి. దీన్ని రెండు ప్యాకేజీల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు.

ప్యాకేజీ –1: మొదటి ప్యాకేజీలో రూ. 613 కోట్లతో 33 సర్వీసు రిజర్వాయర్లు, 1522 కిలోమీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని పరిధిలోకి సరూర్ నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్ నగర్, ఇబ్రహీం పట్నం, ఘట్ కేసర్, కీసర (7 మండలాలు) వస్తాయి. మొత్తం 4.36 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది.

ప్యాకేజీ –2: రెండో ప్యాకేజీలో కొత్తగా 38 సర్వీసు రిజర్వాయర్లు, 1250 కిలో మీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతుండగా.. వీటికయ్యే ఖర్చు రూ. 587 కోట్లు. దీని పరిధిలోకి రాజేంద్రనగర్, శామీర్ పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, పటాన్ చెరు, ఆర్సీపురం, బొల్లారం (5 మండలాలు) వస్తాయి. మొత్తం 1.96 లక్షల మందికి లబ్ధి కలగనుంది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, జీఎం, డిజిఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను

# పెంచేందుకు కృషి

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుప6తుల్లో ప్రసవాలతోపాటు ప్రసూతి సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర చికిత్సలై ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి ఏక్కువ ప్రాధాన్యత ఇస్తుందని,గత నెలలో 967 ప్రసవాలు జరిగాయిున, అందులో 40 శాతం సి–సెక్షన్‌లుగా ఉన్నాయన్నారు. ఆసుప6తి ప్రసవాల సంఖ్యను పెంచాలని, సి–సెక్షన్ డెలివెరీలను తగ్గించినందుకు కింగ్‌కోఠి ఆసుప్రతిని ,బార్కాస్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులను అభినందించారు. ఆసుపత్రుల్లో రోగులకు,వారి సహాయకులకు తాగునీటి కొరత లేకుండా చూడాలని, ఆసుపత్రుల్లో ఇంకుడు గుంతలు సరియైన పరిస్థితిలో ఉండేలా చూసుకోవాలని,ఆరోగ్యమిత్రకు సంబంధించిన సమస్యలు తెలియజేయగా, ఆరోగ్య మిత్ర పనితీరు, సమస్యలను చర్చించడానికి త్వరలో ఒక సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంటుల్ల సమర్థవంతంగా విధులను నిర్వహించాలనిన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఆసుప6తిలోని సూపరింటెండెంట్లు, కమ్యూనిటీ సెంటర్ల ఆసుపత్రుల వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జయభేరి కాలనీలో అక్రమ కమర్షియల్ షెడ్ నిర్మాణం





కొంపల్లి, మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జయభేరి కాలనీలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా కమర్షియల్ షట్టర్లతో కూడిన షెడ్ నిర్మాణ పనులు దర్జాగా కొనసాగుతున్నాయి. రెసిడెన్షియల్ జోన్‌లో ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా కనీసం మున్సిపల్ నిబంధనలను పాటించకుండా యధేచ్ఛగా కమర్షియల్ షట్టర్ల నిర్మాణ పనులు కొనసాగుతుంటే పర్యవేక్షించాల్సిన కొంపల్లి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తుంది. ఇక్కడ పనిచేసే టౌన్‌ప్లానింగ్ విభాగం సెక్షన్ అధికారి ఇంఛార్జ్ గా విధులు నిర్వహించడం అక్రమ నిర్మాణదారులకు కలిసివచ్చే అంశంగా మారిందని, సదరు సెక్షన్ అధికారి వేరేచోట విధులు నిర్వహిస్తుండటం, కొంపల్లిలో వారంలో 2 రోజులు మాత్రమే అందుబాటులో ఉండటంతో అక్రమ నిర్మాణాలపై పూర్తిగా పర్యవేక్షణ కొరవడిందని, దీనికి తోడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన చైన్‌మెన్‌లు కూడా కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమ నిర్మాణదారులకు అండదండగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జయభేరి కాలనీయే కాకుండా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు దర్జాగా కొనసాగుతున్నాయని, అసలు కొంపల్లిలో టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ ఉందా లేదా అని పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని కాపాడాల్సిన టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అక్రమ నిర్మాణదారులకు అడ్డు అదుపులేకుండా పోయిందని, టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన మున్సిపల్ కమిషనర్ కూడా పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా కొంపల్లి మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ విభాగానికి పూర్తిస్థాయి టీపీఓను నియమించాలని, అదేవిధంగా జయభేరి కాలనీలో కొనసాగుతున్న అక్రమ కమర్షియల్ షట్టర్లు, షెడ్ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పట్టేడ కోయ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు

## అధ్యయనంపై సాహిత్య పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయం : మంత్రి సీతక్క



కాప్రా, మేజర్ న్యూస్: సమాజంలో మరుగున పడుతున్న ఆదివాసీ తెగలపై పట్టెడ కోయ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు- అధ్యయనం అనే అంశంపై కుంజా వరలక్ష్మి రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆదిమ కాలం నాటి ఆదివాసి తెగలు కాలక్రమమైన మరుగున పడుతున్న తరుణంలో ఆదివాసి ఆణిముత్యం కుంజా వరలక్ష్మి వీరపురం అనే మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో తెలుగు విభాగంలో గోల్డ్ మెడల్ సాధించటం స్త్రీ లోకానికి ఆదర్శనీయం.అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని జానపద గిరిజన జ్ఞానపీఠంలో ప్రాజెక్టు ఫెలో గా ఆచార్య బట్టు రమేష్ పర్యవేక్షణలో పట్టెడ కోయ గిరిజన సాంస్కృతి సాంప్రదాయలు- అధ్యయనం అనే అంశంపై సమగ్ర సాహిత్యం గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయం. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సామెత ఆదివాసి ఆడబిడ్డ పట్టుదల కృషికి నిదర్శనం అని అన్నారు. అంతరించిపోతున్న ఆదిమ తెగల చరిత్రకు జీవం పోసి సజీవంగా నిలిపేందుకు తాను చేపట్టిన పరిశోధన అధ్యయన గ్రంథంగా భావితరాలకు అందించి బాసటగా నిలిచారని అన్నారు. పూర్వకోయ తెగల చరిత్ర ఎంతో విశిష్టత మైనది. అంతటి గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన ఆదివాసీ తెగలు ఒకటి పట్టేడ కోయ పూర్వ చరిత్రను వెలికి తీసి జానపద సాహిత్యానికి మూలం తాను రచించిన పుస్తకం ద్వారా ఈ సమాజానికి పరిచయం చేశారని అన్నారు. నాటి కోయ తెగల చరిత్రని నేటి సమాజం అనుసరిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. కోయ తెగల జీవన విధానం సంస్కృతి, సాంప్రదాయాలు సాహిత్యంపై భవిష్యత్తులో విస్తృతంగా అధ్యయనం చేపట్టి భావితరాలకు మౌఖిక సాహిత్యాన్ని అందించవలసిన అవసరం నేటితరం విజ్ఞులైన ఆదివాసి సమాజంపై ఉందని తెలియజేశారు.

## పాకిస్తానీయులను గుర్తించి పంపించేయండి

### ఎంఆర్‌ఓకు బీజేపీ నేతల వినతి



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని పాతబస్తీలో లీగల్ గా ఇన్ లీగల్ గా ఉన్న పాకిస్తానీయులను గుర్తించి వారిని తిగిరి పాకిస్తాన్ కు పంపించాలని బహదూర్ పురా ఎంఆర్ఓ కు బీజేపీ గోల్కొండజిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ కోరారు. ఈ మేరకు మంగళవారంనాడు ఎంఆర్ఓకు ఓ వినతిపత్రం అందజేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. పాతబస్తీలో కూడా అనేక మంది పాకిస్తానీయులు ఉన్నట్లు తెలు స్తోందని ఆయన ఆ వినతిపత్రంలో తెలియ జేశారు. వారిని గుర్తించి వారి దేశానికి పంపించేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో అట్లూరి రామ కృష్ణ, ఎస్ ప్రవీణ్, కె సురేందర్, కె.నరేందర్, ఎం ప్రకాష్ గౌడ్, టి బల్వీర్ సింగ్, టి రంజీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు స్టీల్ తో నిర్మించే కట్టడాలు ఇంజనీర్లు స్వయంగా పర్యవేక్షించాలి

### ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు వెల్లడి












హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సిమెంట్ మరియు స్టీల్ తో నిర్మించే గృహ నిర్మాణాలు, అపార్ట్ మెంట్ లు కనీసం 30 నుండి 40 ఏళ్ల వరకు వుండే విధంగా డిజైన్ చేస్తారని, ఇక ఎయిర్ పోర్టులు, సాగునీటి ప్రాజెక్టులు ఓడ రేవులు, రైల్వే నిర్మాణాలు పెద్ద పెద్ద వంతెనలు వందేండ్లకు పైగా వుండే విధంగా డిజైన్ చేస్తారని, మధ్యలో వీటి నిర్వహణ కోసం మాత్రమే కొంత ఖర్చు చేస్తే అవి శాశ్వతంగా వుంటాయని ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. "ఎఫెక్ట్స్ అఫ్ కరోజన్ ఆన్ టి.ఎం.టి. బార్స్ అండ్ బిల్డింగ్ స్ట్రక్చర్స్" విషయమై గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా లో మంగళవారం జరిగిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఎస్కి సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం ఏర్పాటు ఈ సెమినార్ లో నగరంలోని వివిధ కన్ స్ట్రక్షన్స్ కంపనీలలో పనిచేస్తున్న సుమారు 54 మంది ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ఇస్పాత్ లిమిటెడ్ చీఫ్ రాజీవ్ బిష్త్ మాట్లాడుతూ... సిమెంట్ తో నిర్మించే ప్రతి కట్టడం కూడా నమ్మకంగా దృఢంగా ఉంటేగానీ ఎక్కువకాలం పనిచేస్తుంటుందని, ఆయా నిర్మాణాల్లో వాడుతుండే మెటీరియల్ ని ఇంజనీర్లు స్వయంగా పరిశీలించాలని, లేదంటే జరిగే నష్టానికి వారే బాధ్యులవుతారన్నారు .

కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... దేశంలోని అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లకు ఎప్పటికపుడు అప్ డేషన్ శిక్షణ కార్యక్రమాలను తమ శిక్షణ సంస్థ ద్వారా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్కి ఆవిర్భావం నుండి ప్రస్తుతం పనిచేస్తున్న వివిధ డివిజన్లకు సంబంధించి ప్రెసెంటేషన్ ఇచ్చారు. సమేవేశంలో ప్రొఫెసర్ కె.గణేష్ బాబు, డాక్టర్ వెంకట్ దిలీప్ లు ఫ్యాకల్టీ గా వ్యవహరించారు. కార్యక్రమం సి టి విభాగం హెడ్ డాక్టర్ ఆర్. వెంకట్ రెడ్డి, సి.హెచ్. తిలక్, సునీత పర్యవేక్షణలో జరిగింది.

# జీవవైవిధ్య పరిరక్షణ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్‌కు సంవత్సరం పూర్తి

## జీవవైవిధ్యానికి శక్తినిచ్చే ప్రణాళిక : నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ UWH), HSBC గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియాతో భాగస్వామ్యంలో, హైదరాబాద్‌లోని బహదూర్‌పురాలో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో జీవవైవిధ్య పరిరక్షణ మరియు ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్ యొక్క మొదటి ఏడాది పూర్తి చేసుకున్నది. ఈ జూ పార్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతుంది మరియు హైదరాబాద్‌లో అత్యధికంగా సందర్శించబడే ప్రదేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్ట్ 2024 నవంబర్‌లో ప్రారంభమైంది. దీనివల్ల జూ లో పునరుత్పాదక ఇంధన మరియు శుభ్రమైన మొబిలిటీ పరిష్కారాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. గత కొన్ని నెలలుగా, ఈ కార్యక్రమం ద్వారా జూ సిబ్బంది మరియు సందర్శకుల రవాణాకు 13 %జుఎ% బైక్‌లు (పెంపక సంరక్షణ సిబ్బందికి), ఇతర సిబ్బందికి 6 %EV% బైక్‌లు, సందర్శకుల కోసం 6 బ్యాటరీ బగ్గీలు అందించబడ్డాయి. అలాగే పార్క్‌లో వివిధ ప్రదేశాల్లో 80 సౌర వీధి దీపాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చర్యల ద్వారా నెహ్రూ జూలాజికల్ పార్క్ పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా నిర్వహించిన హ్యాండోవర్ కార్యక్రమంలో %నాదీజ% గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ హెడ్ మిస్టర్ పాల్ రాడన్, ఇతర ప్రాజెక్ట్ భాగస్వాములు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ సుస్థిర పరిరక్షణకు కలిగిన ప్రభావాన్ని వారంతా అభినందించారు.ఈ సందర్భంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ %జజుూ% శ్రీమతి రేఖా శ్రీనివాసన్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం జూ యొక్క కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంలో కొంతమేర %ఖుశ్రీతీమ్యుసఎ% ప్రభావాన్ని చూపుతోంది. నూతన పరిష్కారాల ద్వారా మేము జీవవైవిధ్య పరిరక్షణను మాత్రమే కాదు, సందర్శకుల్లో పర్యావరణ బాధ్యతను కూడా పెంపొందిస్తున్నాం" అన్నారు.%నాదీజ% గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియా హెడ్ మిసెస్ మమత మాదిరెడ్డి మాట్లాడుతూ, "నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో పునరుత్పాదక ఇంధన, స్వచ్ఛ మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యాపారాలు, సమాజాలు, మరియు భూమికి ఓ ఉజ్వల భవిష్యత్తు సాధించాలనే మా ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది శుభ్రమైన మరియు ధృడమైన పర్యావరణానికి తీసుకెళ్లే మరో అడుగు," అన్నారు.డా. సునీల్ హిరేమత్ (%×ఖీూ%), డైరెక్టర్, నెహ్రూ జూలాజికల్ పార్క్ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రాం జూ కు వనరుల నిర్వహణ, పరిశోధన మరియు అవగాహన కార్యక్రమాలకు నిధులు సమీకరించడంలో సహాయపడుతుందని తెలిపారు. %ఛ్గీూ% మరియు %ఖఔఁ% మధ్య ఒక అవగాహన ఒప్పందాన్ని మార్పిడి చేసుకున్నారు, తద్వారా దీర్ఘకాలిక సుస్థిరతకు బలమైన నిబద్ధతను వెల్లడించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT L.B.NAGAR
O.S.No. 643 OF 2025
BETWEEN:
1. Thallapally Saraswathi, W/o Late T. Sudharshan Age: 67 yrs, Occ: House Wife, R/o CE Colony, Bagh Amberpet, Ranga Reddy District, Telangana. 2. Thallapally Srinivas, S/o Late T. Sudharshan Age: 56 years, Occ: Business, R/o 2-2-185/56/D/6, Street No. 14 Somasundar Nagar, Near Red Building, Baghamberpete, Rangareddy District. Telangana. 3. Nagamalla Pushpa, W/o Bhadraiah, Age: 55 yrs, Occ: House Wife, R/o 8-3-940/A Falt NO. 302, Tirumala Shah Residency, Yellareddy Guda, Ameerpeta, Hyderabad. 4. Ganji Tejaswi, D/o Late T. Sudharshan Age: 49 years, Occ: House wife, R/o Flat NO. 502, Grand 10 apartment Laxmi Starch Colony, Snehapuri Colony, Tarnaka, Secunderabad, Hyderabad. 5. Tallapally Venkatesham, S/o Late T. Sudarshan Age: 48 years, Occ: Business R/o 2-2-185/56/D/6, Street No. 14 Somasundar Nagar, Near Red Building, Baghamberpet, Rangareddy District. Telangana. ..Plaintiff/s
AND
1. The MRO, Uppal, Medchal-Malkajgiri District Telangana. ..Defendant/s
2. All Concerned. .... (Defendant No.2)
To
All Concerned
NOTICE
That the above named plaintiffs filed the above suit for Declaration of Legal Heir against all concerned and others in respect of the below mentioned scheduled of property. The said case is posted on 01-07-2025 for your appearance. Any person/persons having any claim or interest either in person or through duly instructed agent on the said date at 10.30 A.M before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.
SUIT SCHEDULE PROPERTY
All that the House Open Plot No.27/3 Area in Survey No. 201& 202 Sq. 100 Yards, or 83.6 Sq Mtrs., Situated at Boduppal village and Grampanchayat, Mandal Uppal, R.R. Dist. A.P, Under S.R.O Uppal R.R. Dist and bounded by : NORTH : Plot No. 27/A. SOUTH: Plot No. 35. EAST: Plot NO.28. WEST: 25' Wide Road.
//By order of the court//
Sd/- **P. Radhika Sharma,** Advocate
M/s Radhical Global Attorneys Uppal, Medchal-Malkajgiri District Telangana-98, Cell: 8019600006

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, Cum XIV METROPOLITAN MAGISTRATE RANGA REDDY DIST AT: HAYATHNAGAR
OS.NO. 347 of 2025
BETWEEN:
Minumula Prabhakar and others ...PLAINTIFFS
AND
1.The Tehsildar Himayath Nagar
2. All Concern ...DEFENDANTS
To:
The Tehsildar Himayath Nagar Mandal, Ranga Reddy District, Telangana.
All Concern (defendants)
NOTICE
PLEASE TAKE NOTICE that the above said Petitioner has filed the above suit of LEGAL HEIRS against you before the Hon'ble court of Addl. Junior Civil judge cum XIV Metropolitan Magistrate, Hayath Nagar court and this Hon'ble court has directed for service of Notice to you. The above case is posted for your appearance on 09-06-2025 at 10:30 AM either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Schedule of Property for Legal heirs cliam as follows: Plot No.97 & 98 admeasuring 400 Sq. Yards or 234.44 Sq. mtr,in survey number 501 & 502/A, Situated at Turkayamjal village, Hayathnagar, Revenue Mandal, Ranga Reddy district. North: Plot No.99, South : Plot No.96, East : 25' wide road, West : Plot No.115 and 116.
// BY ORDER OF THE COURT
SK. SUBHAN JAVEED, KHADIZA KHANAM, *ADVOCATES,*
R/ o. Flat NO.402, Keerthi Enclaves, Hyderguda, Hyderabad.T.S.
Cell: 9849117697

## రూ.80 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని డివిజన్ లను ముందు వరుసలో ఉంచుతానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి రూ. 80 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను,కాంట్రాక్టర్ కు ఎమ్మెల్యే గాంధీ సూచించారు.ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పద్మారావు, గోపి నగర్ బస్తీ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మల్లేష్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి



చౌదరి, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, జనరల్ సెక్రటరీ చైతన్య, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజేష్, అడ్వైసరీ వైభవ్, శ్రీనివాస్, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మి ప్రియ, రమణి, సమీరా, స్ప్రింగ్ వ్యాలీ సొసైటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్ఓను కోరిన మాధవరం కాంతారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు మంగళవారం బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ తో కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ స్వామికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గమ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా దేశంలో ఉంటున్న పాకిస్థానీయుల వీసా గడువును కుదించిరు సంగతి తెలిసిందే, ఇక గడువు ముగిసిన తర్వాత కూడా పెద్ద సంఖ్యలో పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, అక్రమ చొరబాటులైన రోహ్యాంగులను నివసిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధికారికంగా 220 మంది అక్రమ వలసదారులు ఉంటే అనాధికారికంగా 500 పైచిలుకు మంది ఉంటారని అంచనాలు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ఇక మన దేశ భద్రతకు సంబంధించిన విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్న భారత ప్రభుత్వానికి, త్రివిధ దళాలకు భారత పౌరులుగా మనమంతా సహకరించాల్సిన సమయం ఆసన్నమైనుందన్నారు. ఇట్టి విషయాన్ని పరిగణనలోకి తీసుకుని.. అక్రమంగా భారత దేశంలోనే ఉంటున్న పాకిస్థానీయులు, బంగ్లదేశీయులు, రోహ్యాంగులను వెంటనే దేశం విడిచి వెళ్లేలా కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన ఎంఆర్ఓని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పవన్, గోపి, సోమశేఖర్, భగవంత్, రవి, రమేష్, రాములు, కోటేశ్వరరావు, లహరి, సూరి, ప్రేమ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా సర్కిల్-17-18లోగల స్పోర్ట్స్ గ్రౌండ్లను పర్యవేక్షించిన ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఖైరతాబాద్ జోన్ పరిధిలోగల బల్దియా స్పోర్ట్స్ గ్రౌండ్లలో సమ్మర్ క్యాంపును మరింత దిగ్విజయంగా నిర్వహించేందుకుగాను జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనాబేగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. అందులో భాగంగా ఆమె ప్రత్యేకంగా బల్దియా సర్కిల్ నెం.17 అండ్ 18 పరిధిలోగల ఖాళీ గ్రౌండ్లను సందర్శించి, ఏవిధంగా ఆ గ్రౌండ్లను సమ్మర్ క్యాంపుకు వినియోగించాలో,సంబంధిత గ్రౌండ్ల ఇన్ఛార్జీలతో ప్రత్యేకంగా చర్చించి,తగిన ప్రతిపాదనలు తయారుచేసి, ఖాళీగానున్న గ్రౌండ్లను పూర్తి స్థాయిలో స్థానిక క్రీడాకారులు,ఆటగాళ్లు,వృద్దులు,యువకులు వినియోగించేందుకు తగిన మరమ్మతు పనులు చేపట్టే దిశగా రహీనాబేగం తనవంతు కృషి చేస్తున్నారు. గతంలోకంటే,ఈసారి జరిగే సమ్మర్ క్యాంపును అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, సమ్మర్ క్యాంపును విజయవంతంగా నిర్వహించే దిశగా పాటుపడుతన్నారు.

## మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మంగళవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి డివిజన్ లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సఫిల్ గూడ చెరువులో గుర్రపు డెక్క, ఓపెన్ జిమ్ పరికరాలు, ఎంట్రన్స్ ఆర్చి, చుట్టూ బండ్, విమలదేవి నగర్ లో బాక్స్ డ్రైన్, బాల సరస్వతి నగర్ లో, సర్దార్ పటేల్ నగర్ లో నాలా పనులు, పలు సీసీ రోడ్లు పురోగతి పనులపై చర్చించారు. తదుపరి అభివృధి పనుల ప్రతిపాధనలను కమిషనర్ కి పంపా రు. అనంతరం భ్రమరాంబికానగర్ లోని నాలా పనులను పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధి ఆశాజ్యోతి కొలను హనుమంత్ రెడ్డి : సయ్యద్ జహంగీర్ హుస్సేన్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజల అభివృద్ధి ఆశాజ్యోతి కొలను హనుమంత్ రెడ్డి అని ఓబీసీ మైనార్టీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ కొనియాడారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ ఎమ్మెల్యే కోలన్ హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడా మేస్త్రి నగర్ లో రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ జాంగిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం తపించే వ్యక్తి కొలనుహనుమంత్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. హనుమంత రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి సాధిస్తారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలను హనుమంత్ రెడ్డి ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. బైక్ ర్యాలీగా వెళ్లి హనుమంత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, ఓబీసీ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్, రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్, రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాల రాజు, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, అజయ్, సల్మాన్, అక్బర్ సేన్ మైనార్టీలు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వినాయక్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలన్ని దశల వారీగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన పలు కాలనీల అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి తమ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈస్ట్ చంద్రగిరికాలనీలో డ్రైనేజీ, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వీధిదీపాలు, స్పీడ్ బ్రేకర్లు, సిసి కెమెరాలు, లక్ష్మీనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి, స్పీడ్ బ్రేకర్లు, ఆకుల నారాయణ కాలనీలో పారిశుద్ధ నిర్వహణ, సీసీ రోడ్లు, డ్రైనేజీ, సిద్ధి వినా యక్ నగర్ వీధి నెంబర్ 26, 28 లో ఇండ్లపై వెళ్తున్న 11 కె.వి లైన్లను మార్చాలని, త్రాగునీరు సమస్య పరిష్కరించాలని, ఎన్. బి.హెచ్ కాలనీలో ట్రంకు పైపులైన్ 100 మీటర్లు వరకు పొడి గించాలని, లాల్ వాణినగర్ లో బండచెరువుకు సంబంధించిన వ్యర్థాలను తొలగించాలని, సిసి రోడ్లు, స్పీడ్ బ్రేకర్లు, నీటి సమ స్యలను పరిష్కరించాలని కోరారు.శివనగర్ కాలనీలో లో ప్రెజర్ నీటి సమస్య, సీసీ రోడ్డు వేయించాలని కోరారు. తన దృష్టికి తీసుకుని వచ్చిన అన్ని సమస్యలను తప్పకుండా పరి ష్కరిస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హమీనిచ్చారు.ఈ కార్యక్ర మంలో కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్య లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానన్న జి.హెచ్.ఏం.సి ఎన్నికల్లో ఖైరతాబాద్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ ఆదిపత్యం : కాంగ్రెస్ సీనియర్ నేత రాజు యాదవ్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్ లలో రాబోయే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆదిపత్యం తో గేలుపు ఖాయం గా పని అహర్నిశలు కృషి చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు యాదవ్ తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డివిజన్ స్థాయి నుంచి తాము విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్ల ప్రజలకు తెలియజేస్తూ ప్రజలు అందరిని ఏకతాటిపై తీసుకువచ్చి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. కార్పొరేటర్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనేది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేత కార్యక్రమంలో భాగంగా నేడు సోమాజిగూడ లోని మెర్క్యురి హొటల్లో హిమాయత్ నగర్ డివిజన్ కార్యదర్శిల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాలస్వామి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బూత్ సెక్రటరీలు అందరూ హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాసిర్, గోకుల కళ్యాణ్, శ్రీరామ్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్ వి కర్ణన్ (ఐఏఎస్) ను మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్లు

# త్వరలోనే హస్తినాపురం డివిజన్ రోషన్ దౌల కాలనీ సమస్య పరిష్కారం

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎండి అశోక్ రెడ్డి భేటీలో వెల్లడి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హెచ్.ఏం.డబ్ల్యూ.ఎస్.మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా హస్తినపురం డివిజన్ పరిధిలో చివరమూలన ఉన్న రోషన్ దౌల కాలనీవాసులకు ఇంటి,ఇంటికి మంచినీటి పైప్ లైన్స్ వేసి వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. హస్తినపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణ కాలనీ,భీమ నగర్,దేవినగర్ నందు నూతన డ్రైన్స్ నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఏం.డీ. వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చూపిన చొరవకు పలువురు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.

# ‘ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం’




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ముషీరాబాద్‌లో నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ యువనేత అరవింద్ యాదవ్,జిల్లా ఇన్‌ఛార్జ్ కే.లక్ష్మారెడ్డి,అబ్జర్వర్ సిద్ధేశ్వర్, ముషీరాబాద్ అన్ని డివిజన్లపార్టీనేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. పదేళ్ళలో బీఆర్ఎస్ చేసినపనులను కాంగ్రెస్ 1సంవత్సరంలోనే చేసిందన్నారు.భారత్ జోడోయాత్ర ద్వారా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీప్రజలను కలసి,ప్రజల కష్టాలను తెలుసుకున్నాడని అన్నారు.కులగణన చేసి కాంగ్రెస్ చెప్పినమాట నిలబెట్టుకుందన్నారు. పనిచేసేవారికే పదవులు దక్కుతాయన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ముషీరాబాద్ 6 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అనిల్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేసారు.రాహుల్ గాంధీ దేశ పరిస్థితిని అంచనావేసి రాబోయేవిపత్తును ముందుగానే తెలిపి హెచ్చరిస్తున్నాడని, రాహుల్ చెప్పిందే జరుగుతుందని అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ కే.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లీడర్‌గా ఎదగాలంటే ముందుగా గడగడ మాట్లాడటం నేర్చుకోవాలని సూచించారు.ప్రతి ఇంటికి 1 లీడర్ రావాలని కోరారు.జన ంలో ఉన్నవారికే పదవులు దక్కుతాయన్నారు.పట్టుపడ్తే వదలం,కాంగ్రెస్‌ను అన్ని డివిజన్లలో గెలిపించుకుతీరుతాం –అని కేఎల్ఆర్ ధీమా వ్యక్తం చేసారు.కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల వద్దకు చేర్చాలని కోరారు. కాంగ్రెస్ వర్సె బీజేపీగా కార్పొరేటర్ ఎన్నికలు జరుగుతాయని, బీఆర్ఎస్ ఫాం హౌస్‌కే పరిమితమన్నారు.సేవకుడే నాయకుడవుతాడని అన్నారు ముషీరాబాద్ 6 డివిజన్లనే గాక హైదరాబాద్‌పరిధిలో అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కార్పొరేటర్లు గెలవాలని కోరారు.విధ్వంసం బీజేపీ సిద్ధాంతమైతే ప్రజలను కలపడం కాంగ్రెస్ సిద్ధాంతమన్నారు.కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని కులమతప్రాంత భేదాలు లేకుండా ప్రజల కేంద్ర ంగా పనిచేస్తుందన్నారు.ఎలంటి ,పైరవీలు లేకుండా ఎవరి జనాభా ఎంతో దామాషాపద్దతిలో పదవులు, ఉద్యోగాలు ,అభివృద్ధి అందుతాయన్నారు.కార్పొరేటర్‌గా పోటీచేయదల్చుకున్నవారు పని ప్రారంభించాలని,ప్రజలకు సేవ చేయాలని,సత్తా ఉన్నవారికే టిక్కెట్లు వస్తాయన్నారు. మహిళానేత,కోఆర్డినేటర్ శోభారాణి మాట్లాడుతూ జైబాపు,జైభీం, జైసంవిధాన్ స్లోగన్‌తో ప్రజల వద్దకు కాంగ్రెస్‌పార్టీ వచ్చిందన్నారు. మన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని బీజేపీది ఆర్ఎస్ఎస్ ఎజెండా అని , ఉన్నరాజ్యాంగాన్ని మార్చాలనేదే బీజేపీ హిడెన్ ఎజెండా అని ఆమె విమర్శించారు. అబ్జర్వర్ సిద్ధేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ఉప్పెనాల వస్తుందని,ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ విజసూత్రమన్నారు. అమలవుతున్న పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్ళి ప్రచారం చేయాలని ,ప్రజలకు తెలపాలని సూచించారు.ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. యువనేత అరవింద్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా పనిచేస్తుందని,రానున్నస్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు,నేతలు కృషిచేయాలని సూచించారు. ముషీరాబాద్ 6 డివిజన్ల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.విజయ్ యాదవ్,సికింద్రాబాద్ జిల్లాకాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు కరణంసురేశ్,లింగం,నాగభూషణ్, కల్పనాయాదవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.35మందికి పైగా స్థానిక నేతలు పాల్గొని నియోజవర్గంలో కాంగ్రెస్ విజయావకాశాలను,పార్టీ పరిస్థితిని వివరించారు. నామినేటెడ్ పోస్టులు,పార్టీ పదవులు ఇవ్వాలని వారు సూచించారు.

# ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని మంగళవారం జరుపుకున్నారు.ఈ సందర్భంగా అమీర్ పేట డివిజన్ పరిధిలోని బల్కంపేల శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానాన్ని సందర్శించారు.ఎమ్మెల్యే దంపతులు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వర్ణలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం వారు అమ్మవార్లను దర్శించుకుని పూజలను చేశారు.ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పలువురు ప్రముఖులు, నాయకులు,అభిమానులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా,ఈఓ కృష్ణ,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్, బలరాం, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ ఆఫ్ లైన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉత్తమమైన సివిల్ సర్వీసెస్ విద్యను అందుబాటులోకి తీసుకవచ్చే దిశలో మరో కీలకమైన అడుగుగా అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ నిలుస్తుందని ప్రముఖ విద్యావేత్త, మార్గదర్శకుడు పెండ్యాల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం ఈ సంస్థ హైదరాబాద్‌లో తమ నూతన ఆఫ్ లైన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిందని తెలిపారు. దోమలగూడలోని స్టీల్ బ్రిడ్జ్ పిల్లర్ నెం.14 సమీపంలో ఉన్న పాశం అమృత్ రామ్ రెసిడెన్సీ మూడవ అంతస్తులో ఈ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఐపీఎస్ అధికారి ఉమాపతి సత్తారు, ముఖ్యమంత్రికి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, మాజీ ఐఏఎస్ అధికారి వి.ఎన్. విష్ణు, గౌరవ అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ బ్యాంకర్ రమేష్ గెల్లి, అదనపు కమిషనర్, జీఎస్టీ సాయి కిషోర్ ,
సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు జై సింహా, గౌరా గ్రూప్ చైర్మన్ గౌర శ్రీనివాస్, ఏసీపీ, ఎస్ఓటీ డా. శ్రీనివాస్, ఏస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌పాల కృష్ణ మూర్తి , అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అవినాష్ బ్రహ్మదేవర, మడ్డి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ మడ్డి సుదర్శన్, , ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్, మెంటార్ అకెళ్ల రాఘవేంద్ర, 21వ శతాబ్దం ఐఏఎస్ అకాడమీ కృష్ణప్రదీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెండ్యాల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీ ఒక విద్యా సంస్థ మాత్రమే కాదనీ, ఇది ఒక మిషన్ అని అన్నారు. దేశ సేవకై ప్రభావవంతమైన నాయకత్వాన్ని కలిగిన యువతను తీర్చిదిద్దే లక్ష్యంతో తమ అకాడమీ పనిచేస్తోందన్నారు. స్పష్టత, విశ్లేషణాత్మక ఆలోచన, విలువల ఆధారిత విద్యను అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కేంద్రంలో నిపుణుల బృందపాలిటీ,, ఎన్విరాన్‌మెంట్, ఎథిక్స్ మొదలైన అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. హైబ్రిడ్ లెర్నింగ్, వారాంతపు టెస్టులు, మెంటార్‌షిప్‌తో విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. అనంతరం విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న అర్థశాస్త్ర ఐఏఎస్ అకాడమీని పలువురు అభినందించారు.

# వర్షాకాలంలోపే బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం : కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సత్తిరెడ్డి నగర్ నుండి లాలాపేట డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ వరకు నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ పనులు ఈ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పూర్తవు తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరే టర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు.మంగళవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి రూ 65 లక్షలతో చేపట్టిన బాక్స్ డ్రైనేజీ పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఈస్ట్ ఆనంద్ బాగ్, లాలాపేట డివిజన్ సరిహద్దులను అనుసంధానం చేస్తూ ఈ బాక్స్ డ్రైనేజీ నిర్మా ణ పనులు చేపట్టినట్లు చెప్పారు. లాలాపేట కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి గత ఆరు నెలల క్రితం తాను ఈ కాలనీలో పర్యటించి డ్రైనేజీ, వరద నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకు న్నామని చెప్పారు. దీంతో బాక్స్ డ్రైనేజీ పనులకు రూ 65 లక్షలు మంజూరైనాయని కార్పొరేటర్ తెలిపారు. ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే, వరద ,డ్రైనేజీ నీటి సమస్య లు శాశ్వతంగా పరిష్కారమైనట్టేనన్నారు. నిధులు మంజూరు చేసిన డిప్యూటీ మేయర్ మోతే సూపర్ రెడ్డికి, కార్పొరేటర్ ప్రేమ్ కుమా ర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈలు లౌక్య,సువర్ణ, ఏఈ శ్రీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయ ణ, సంపత్ రావు,ఉదయ్ కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులుకు ఘన సత్కారం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ స్టాటిస్టికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఏర్పాయి అయింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా బి.పి. ఆనంద్‌కుమార్,ప్రధాన కార్యదర్శిగా కె. పీటర్‌సన్,కోశాధికారిగా కె. మతస్యగిరి,జాయింట్ సెక్రెటరిగా జి. డేనియల్ సుకుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్-1గా పి. సబితావాణి, అసోసియేట్ ప్రెసిడెంట్-2గా పి. కృష్ణ,అసోసియేట్ ప్రెసిడెంట్-3గా కె. మల్లికార్జున్‌రావు,సలహాదారులుగా కె.లాలు,కె.శ్రీహరి,లీనా నెల్సన్,పి. మహిపాల్,స్టేట్ లైజనింగ్ ఆఫీసర్‌గా కె. కోటేశ్వర్‌రావు,టి. రాజ్‌కుమార్,ఉపాధ్యక్షులుగా పి.వీరయ్య, సదాశివ,కె. సచిన్,ఆర్.సంజీవ్‌కుమార్,ఎం. చార్లెస్, ఎం.శ్రీనివాస్,కె. సంజయ్, సోహెల్ అహ్మద్ ఖాన్,జె. తిరుమలేష్‌రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెకెటరిగా ప్రకాష్‌రెడ్డి, శివకుమార్, ఆర్గనైజింగ్ సెకెటరిగా విష్ణువర్ధన్‌రెడ్డి,రఫత్ సుల్తానా,పబ్లిసిటీ సెక్రెటరిగా బి. మహేశ్వర్‌రావు,కార్యవర్గ సభ్యులుగా డి. రమాదేవి,ఎస్. బాల లక్ష్మి,పి. సునీత,జి.లక్ష్మినర్సయ్య,పి.శ్రీనివాస్,ఎన్.సంపత్‌కుమార్,కె. శివకుమార్,కిరన్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.పి. ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ అధ్యక్షులు బి.పి. ఆనంద్‌కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పీటర్‌సన్,కోశాధికారి కె. మత్స్యగిరి,జాయింట్ సెక్రెటరి జి. డేనియల్ సుకుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్-1 పి. సబితావాణి, అసోసియేట్ ప్రెసిడెంట్-2 పి. కృష్ణ,అసోసియేట్ ప్రెసిడెంట్-3 కె. మల్లికార్జున్‌రావు,,లీనా నెల్సన్,పి. మహిపాల్,స్టేట్ లైజనింగ్ ఆఫీసర్‌గా కె. కోటేశ్వర్‌రావు,టి. రాజ్‌కుమార్‌ల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకంగా కోఠి డి.ఎం.ఈ. కార్యాలయం ప్రాంగణంలోగల

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు-రాష్ట్ర కార్యదర్శి ఎన్.సునీల్‌రాజ్‌లనుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన స్టాటిస్టికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గంకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రతినిధులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన తమ అసోసియేషన్‌కు తాము ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి సహకారం అందించాలని వారు విన్నవించారు.



## రైల్వేలో భద్రత చర్యలను చేపట్టాలి : సిఐటియు




కాప్రా, మేజర్ న్యూస్: రైల్వేలో భద్రత చర్యలను చేపట్టాలని చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం చర్లపల్లి సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ... రైల్వేలో భద్రతా చర్యలు పెంచాలని, ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కాపాడాలి, రైల్వే రంగంలో ప్రైవేటీకరణను ఆపాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్య దర్శి జే.చంద్రశేఖర్, నాయకు లు సిహెచ్ ప్రసాద్,ఎమ్మెస్ రా వు, ఎస్.శరత్ బాబు, కె.వి చారి,హరిప్రసాద్ టి. రవీందర్ రెడ్డి, పండయ్య, బాలకృష్ణ, నరసింహ,గణేషు, సుబ్రహ్మ ణ్యం ,షణ్ముఖ ,జయంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ లో నూతన పవర్ బోర్ల పనులు ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ లోని అశోక్ ఎన్ క్లేవ్, ఎన్ ఆర్ ఐ కాలనీల పార్కు ల్లో రూ 17లక్షల వ్యయం తో నూతనంగా చేపట్టిన పవర్ బోర్ల డ్రిల్లింగ్ పనులను మంగళవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ . డివిజన్ లోని అన్ని కాలనీ లలో మౌలిక సదుపాయల కల్పనకం కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ సందర్బంగా అశోక్ ఎన్ క్లేవ్ మరియు ఎన్ ఆర్ ఐ కాలనీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేట ర్ ను శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుబీడీ మేనేజర్ లోకేష్, సిబ్బంది జి అజయ్, కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబు రావ్, నరేందర్ గౌడ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## చందాబాగ్‌లో బీఆర్ఎస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్ లో మంగ ళవారం బీఆర్ఎస్ నాయకులు పర్యటించా రు. ఈ సందర్భంగా స్ధానికులు లో ఫ్రెజర్ నీటి సమస్యలను పరిష్కరించాలని వారిని కోరా రు. ఈ సమస్యను బీఆర్ఎస్ నాయ కులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకె ళ్లారు. ఈ సమస్యను ప్రారం భం లోనే పరిష్క రించాలని ఎమ్మెల్యే, అధికారులను ఆదేశిం చారు. అవసరమైతే ట్యాం కర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు, డివిజన్ మాజీ అధ్యక్షుడు భాగ్యనంద్, అమీ నుద్దీన్, ఆదినా రాయణ, జోగు శ్రీనివాస్, హబీబుద్దీన్, దుర్గేష్, సాబేర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసును ఛేధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన ఫలక్‌నుమా పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వట్టేపల్లి నైస్ హోటల్ ప్రాంతానికి చెందిన మృతుడు మహ్మద్ మాజీద్ (26)ను నిందితులు బండ్లగూడలోని మహ్మద్‌నగర్‌కు చెందిన షేఖ్ మహ్మద్ అలీ (32),షేఖ్ ఉస్మాన్ అలీ (25),షేఖ్ ఆఖ్తర్ అలీ (72)లుకల్సి హత్యకు పాల్పడినట్లు మృతుడి కుటుంబీకులు ఈనెల 2వ తేదిన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు,ఫిర్యాదును అందుకున్న ఫలక్‌నుమా పోలీసులు రంగంలోకిదిగి, హత్యకు పాల్పడిన నిందితులకోసం గాలిస్తుండగా, సోమవారం అంబర్‌పేట్‌వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు వారిని అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు కత్తులు,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా తెలిపారు. ఈ కేసును ఫకల్‌నుమా డివిజన్ ఏ.సి.పి. ఎం.ఏ. జావిద్, ఇన్‌స్పెక్టర్ కె. ఆదిరెడ్డిల పర్యవేక్షణలో ఈ కేసును ఛేధించారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి



హైదరాబాద్,మేజర్ న్యూస (సిటీ ప్రతినిధి): డా. బి. అర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రెనోవా హాస్పిటల్స్ సంయుక్తంగా విశ్వవిద్యాలయం లో ఆరోగ్య కేంద్రాన్ని ఉపకులపతి ప్రొ. ఘంటా చక్రపాణి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అయన మాట్లాడుతూ, ఉద్యోగులకు, వారి వారి కుటుంభ సభ్యులకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేలా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ప్రొ.చక్రపాణి పేర్కొన్నారు. నివారణ సంరక్షణ, ఆరోగ్య విద్య, వెల్నెస్ కార్యక్రమాలపై దృష్టిని సాదించాలని, ఆరోగ్యంగా ఉండేలా చూడడమే లక్ష్యంగా భావించారు. కార్యక్రమంలో రెనోవా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, చిఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా.పి. శ్రీధర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డైరెక్టర్ (అకడమిక్) ప్రొఫెసర్ జి. పుష్ప చక్రపాణిబీ రిజిస్ట్రార్ డా ఎల్. విజయ రెడ్డి, అన్ని విభాగాల డైరెక్టర్లు, బోధన బోధనేతర సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### మంత్రి కొండ సురేఖను కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్



కాప్రా, మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం పట్ల మంత్రి కొండా సురేఖమ్మ చూపిస్తున్న నిస్వార్థ సేవా భావం, అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ప్రతిసారీ సురేఖ అమ్మను కలిసినప్పుడు కలిగే ఆనందం, సంతోషం మాటల్లో చెప్పలేనిదన్నారు. అమ్మ అంటే ధైర్యం,అమ్మ అంటే నమ్మకమని ఆయన అన్నారు.

## భారత క్రీడా ఏఐ విప్లవానికి వేదికగా ఎఫ్ఐఎస్




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : భారత దేశం గ్లోబల్ ఏఐ హబ్‌గా మారాలనే దృష్టితో 'ఫాంటసీ స్పోర్ట్స్ యాజ్ ఎ క్యాటలిస్ట్ ఫర్ ఇండియాస్ ఏఐ రివల్యూషన్ ఇన్ స్పోర్ట్స్(ఎఫ్ఐఎస్)' అనే వైట్ పేపర్‌ను నగరంలో జరిగిన వేవ్స్-2025 సమ్మిట్‌లో కంప్యూటింగ్, ఏఐ వైస్-డీన్, ఎఫ్ఐఎస్ స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్ సలహాదారులు ప్రొఫెసర్ విశాల్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిశ్రా మాట్లాడుతూ ఫాంటసీ స్పోర్ట్స్ ద్వారా ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై ఇది దృష్టి సారించిందన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కృషి

### సాయిసుమన్, మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ అధికారి




కాప్రా, మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమానికి జిల్లా కార్మిక శాఖ కృషి చేస్తుందని మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ అధికారి సాయిసుమన్ పేర్కొన్నారు. మంగళవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో దుర్గామాత భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటామ న్నారు. అనంతరం దుర్గామాత భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, మందుల మల్లేష్ లు కార్మిక శాఖ అధికారి సాయి సుమన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సత్తయ్య, అంజయ్య, మల్లేష్, కృష్ణ, తూర్పాటి స్వామి, యాకయ్య, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రీయ కళలు మన వారసత్వ సంపద

## తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య నిత్యానందరావు, హాజరైన ప్రముఖులు




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :శాస్త్రీయ కళలను కాపాడుకోవాలని, అవి మన వారసత్వ సంపాదన అని తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య నిత్యానంద రావు అన్నారు. డ్యాన్స్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య నిత్యానంద రావు, ప్రత్యేక అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యా టక జనరల్ మేనేజర్ సురేశ్ రెడ్డి హాజరయ్యారు. నృత్యం, సంగీత ప్రపంచా నికి విశేష సేవ చేసిన ప్రతిభావంతులు, పండితులు, విద్యావేత్తలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసీ నిత్యానంద రావు మాట్లాతూ, నృత్య ప్రదర్శనలకు హాల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మెమొంటోలు, డాన్స్ మ్యాగ్జిన్ లు ఉ చితంగా అందజేయున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక జనరల్ మేనేజర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యాటక శాఖ తరపున వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ది డ్యాన్స్ ఇండియా సిల్వర్ ఘుంగ్రూ అవార్డు డీవీ సత్యనారాయణ (కూచిపూడి ఎక్సోపోనెంట్), టార్చ్ బేరర్ అవార్డు ఏలేశ్వరపు చలపతి శాస్త్రి (కూచిపూడి ఘట్టం), భాస్కర హరి ప్రియ (కర్ణాటిక్ సంగీత విద్వాంసు రాలు) బీకాన్స్ ఆఫ్ లైట్ అవార్డు, డా. సుమిత్ర పార్థసారథి (నాట్య చరిత్రకా రిణి, విద్యాసురాలు, విద్యావేత్త), డాక్టర్ ఇందిరా హేమ (భరతనాట్య విద్వాంసురాలు).బెస్ట్ స్కాలర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు మంజుల పోచంపల్లి (తెలుగు విశ్వవిద్యాలయం).రేస్ ఆఫ్ హోప్ అవార్డు : మహేశ్వరి మంత, శు భా రాజేశ్వరి, ప్రియా నవీన్, స్నేహ గాడిచెర్ల, సంధ్య రాణి.ది మాస్ట్రో ఆఫ్ హోస్టింగ్ అవార్డు: అంబడిపూడి మురళీకృష్ణ.ది డ్యాన్స్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డు: డీ వత్సలేంద్ర,ఉత్తమ డ్యాన్స్ టీచర్ అవార్డు : వాణీ రమణ, అర్చన మిశ్రా వసంత సంధ్య పెండ్యాల.కిండిల్ స్పిరిట్ అవార్డు యవనిక, యాగ్నిక అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ది డ్యాన్స్ ఇండియా మ్యాగజైన్ కుమార్, అసిస్టెంట్ ఎడిటర్ ఎం భారతి, సెలక్షన్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ సజని వల్లభనేని తదితరులు పాల్గొన్నారు.

## బస్తీల్లో మంచినీటి లోప్రేషర్ సమస్యను పరిష్కరించాలి : కార్పొరేటర్ పావని



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లో ఈ మధ్య కాలంలో విపరీతంగా మారిన మంచినీటి లోప్రెషర్ సమస్య తీవ్రతపై అందిన ఫిర్యాదు మేరకు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ బీజేపీ శ్రేణులతో కలిసి వాల్మీకి నగర్ బస్తి, వి వి గిరి నగర్ బస్తి తదితర బస్తీల్లో పర్యటించారు. స్థానికుల తో మాట్లాడి మంచినీటి సమస్యను తెలుసుకున్నారు. కార్పొరేటర్ గారు జలమండలి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ సమస్య తీవ్రతను వివరించారు.ఇది వరకే పలుమార్లు వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సమస్యను వివరించినా ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను ప్రశ్నించారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత జలమండలి అధికారులదని,వెంటనే మంచినీటి లోప్రెజర్ సమస్యను పరిష్కరించకుంటే భాధిత ప్రజలతో కలిసి జలమండలి ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కార్పొరేటర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లిబిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజు,మహమూద్,సత్తి రెడ్డి,ప్రకాష్ యాదవ్, నర్సింహ, సాయి కుమార్,నీరజ్ మరియు స్థానికులు బస్తి వాసులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేది కాంగ్రెస్ పార్టీ : ఆదం సంతోష్ కుమార్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రానున్న జీహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆదం సంతోష కుమార్ పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశం ఆదివారం రోజున సీతాఫలమండి బి.ఎన్.ఆర్. గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ అసెంబ్లీ పర్యవేక్షకుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, శంషాబాద్ మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార మాట్లాడుతూ రానున్న జీహెచ్ఎంసి ఎన్నికల నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలని సూచించారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని పథకాలే ప్రచారాస్త్రాలుగా వినియోగించుకొని జీహెచ్ఎంసి ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటేసేలా చూడాలని కోరారు. ఆదం సంతోష్ మాట్లాడుతూ నియోజకవ ర్గములో పార్టీ పటిష్టత కోసం చేయాల్సిన




కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడం, కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడం, కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. బూత్ స్థాయిలో కాంగ్రెస్ కర్యకర్తలు టార్గెట్ లు పెట్టుకొని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ గౌడ్, సందీప్ రాజ్, షకీల్, జలందర్ రెడ్డి, గంటరాజు, సతీష్, శంకర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకై ప్రజా ఉద్యమం చేపడతాం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా ఉద్యమం చేపడుతామని తెలంగాణ రక్షణ సమితి (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారం కోసం 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, కౌలు రైతులు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, ఉద్యమకారులకు స్థలం, ఇందరమ్మ ఇండ్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు వంటి హామీలను 17 నెలలు గడిచిన నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాజు, శంకర్ గౌడ్, సంపత్, నర్సింగ్, డాక్టర్ ఆనంద్, మహిళా నాయకులు సింగరాజు శ్యామల, తోడేటి స్వరూప, సురేఖ, మంజూష తదితరులు పాల్గొన్నారు.

## కళాజాగృతి ధార్మిక పురస్కారాలు ప్రదానం....



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పీవీపీ అంజనీకుమారి (సీఎస్‌సీ కోర్టు,సీనియర్ సూపరింటెండెంట్) కళాజాగృతి సంస్థ ఘనంగా సత్కరించింది.ధార్మికసేవారత్న పురస్కారాలు కళాజాగృతి సంస్థ ప్రదానం చేసింది.అంతర్జాతీయ నృత్యప్రదర్శన నిర్వహించారు.బాలలు సంప్రదాయ నృత్యాలు భాస్కర్ ఆడిటోరియంలో ప్రదర్శించారు.పద్మావెంకటేశ్ కళాజాగృతి ఈ వేడుకలు నిర్వహించింది. రసమయి రాము, దరువుఅంజన్న, వి.ధనలక్ష్మి, సూర్యామీనాక్షి, పి.రేవతి, చింతలపాటి సురేశ్–లు అతిథులుగా పాల్గొన్నారు.

## అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, అపోలో వన్ బెంగుళూరులో ఘనంగా ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : బెంగుళూరు ఎలక్ట్రానిక్ సిటీలో అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్, అపోలో వన్‌ను డాక్టర్ సంగీతా రెడ్డి ప్రారంభించారు. ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్స్, లగ్జరీ ప్రసవ సౌకర్యాలు, హై-రిస్క్ గర్భధారణలకు 24/7 రక్త నిల్వ కేంద్రంతో 50 పడకల ఈ హాస్పిటల్ మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు అంకితం. 'అపోలో జెన్' హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం, 'నౌ ఫర్ ఫ్యూచర్' కార్యక్రమం, రాహుల్ దేశ్‌పాండే స్వరపరిచిన లాలిపాట విడుదల ఈ కార్యక్రమంలో జరిగాయ. ప్రకాశ్ పదుకొణే, సప్తమి గౌడ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై కార్పొరేటర్ అసహనం



సనత్ నగర్,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉండడంపై స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.ఈ మేరకు జిహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గార్బేజ్ ఆటో కార్మికులతో ముఖాముఖి సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గార్బేజ్ ఆటోలతో ప్రతిరోజూ వీధుల్లోని చెత్తను సేకరించాలన్నారు.డివిజనులోని పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.వారంలో ఒక రోజు కార్మికులకు సెలవు ఉంటుందని, ఆ రోజు మినహా మిగిలిన రోజులు చెత్తను తొలగించాలని స్పష్టం చేశారు.ఎవరి విధులను వారు సక్రమంగా నిర్వహిస్తే ఇబ్బందులు ఉండవని తెలిపారు.కార్పొరేటర్ సూచనలను పాటిస్తామని కార్మికులు తెలియజేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్ బేగ్, జమీర్ బేగ్, షమీవుల్లా, పురుషోత్తం, నాగరాజు, జిహెచ్ఎంసీ సూపర్ వైజర్లు అరవింద్, వెంకటేశ్ తదితరులున్నారు.

## సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన బ్రాండ్ ప్రచారం ఆవిష్కరణ




హైదరాబాద్,మేజర్ న్యూస్: సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ తాజా బ్రాండ్ ప్రచారణ 'ఫాంటసీ జరూరీ హై'ని ప్రారంభించింది. దీనిలో అత్యంత కీలకంగా ఒక ఉత్తేజకరమైన హిందీ కవిత ఉందని, దీనిని సినిమా రూపంలో అనువదించారని ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ చెప్పారు. జాతీయ అవార్డు గెలుచుకున్న గేయ రచయిత నేపథ్య గాయకుడు స్వానంద్కిర్కిరే రాయగా, బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ పఠించిన ఈ కవిత శ్రోతలను రోజువారీ జీవితంలోని దినచర్య నుండి ఫాంటసీ యొక్క అపరిమిత అవకాశాలకు విచిత్రమైన , ప్రతిబింబించే ప్రయాణంలో తీసుకెళుతుందన్నారు.బ్రాండ్ యొక్క ప్రతిపాదన "హర్ దిల్ కీ ఫాంటసీ"కి అనుగుణంగా, సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ప్రజలు ఊహించే, తప్పించుకునే మరియు వ్యక్తీకరించే అనంతమైన మార్గాలను పెద్ద మరియు చిన్న క్షణాలతో వేడుక జరుపుకుంటూనే ఉంది. ట్రాఫిక్ జామ్‌ల నుండి గ్రహాంతర యుద్ధాల వరకు, ఆఫీసు దినచర్యల నుండి అద్భుత కథల పరివర్తనల వరకు, ఈ చిత్రం ఊహ యొక్క లెక్కలేనన్ని అవతారాలను ఒడిసి పడుతుందన్నారు.

# రవీంద్రభారతిలో అన్నమయ్య సంకీర్తనల నృత్య మాలిక




## ఘనంగా అన్నమయ్య జయంతి వేడుక

రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో అన్నమయ్య సంకీర్తనల నృత్య మాలిక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ పోటీలలో నృత్య విద్య నభ్యసించే విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీమయూరి నృత్యాలయ కూకట్‌పల్లి సాంస్కృతిక సేవా సంస్థలో శిక్షణ పొందుతున్న ఎంతోమంది చిన్నారి కళాకారులకు ప్రోత్సాహకంగా ప్రముఖ వేదికల యందు, దేవాలయాల యందు ప్రదర్శన అవకాశాలు కల్పిస్తూ వారి ప్రతిభకు బాటలు వేస్తూ ప్రముఖుల ప్రశంసలను అందుకుంటున్నారు. ప్రాచీన కళాకేంద్ర (చండీఘర్) ద్వారా నృత్య విభాగంలో (కూచిపూడి, భరతనాట్యం, సంగీతంలోనూ శిక్షణ ఇస్తూ వారిని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారు. ఈ మయూరి నృత్యాలయ సంస్థ ప్రతినిధులైన ఆర్.ఎస్.ఎస్. రామ్‌కుమార్, నాట్యరత్న రాజనాల శ్రీదేవిని వారి సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూచిపూడి డ్యాన్స్ మాస్టర్, కళారత్న లయన్ డా॥ఎస్.పి. భారతి పిహెచ్‌డి. సెంట్రల్ మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ మెంబర్ న్యూఢిల్లీ, ప్రముఖ సీనియర్ సినీ
నటుడు ఘర్షణ శ్రీనివాస్ పసునూరి బిఎఎల్‌ఎల్‌బి, పోలీసు అధికారి కళాభిమాని తేజావత్ రామ్‌దాస్, దైవజ్ఞశర్మ, ప్రముఖ సినీనటి కరాటే కళ్యాణి బిజెపి స్టేట్ ధార్మిక జాయింట్ కన్వీనర్, అంజనీకుమారి పివిపి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ సిఎస్‌సి కోర్టు, సిహెచ్ వెంకటమ్మ ఎంఈఓ మాడ్గులపల్లి, నృత్య గురువులు వేమవరపు ప్రశాంతి శ్రీహంసా కూచిపూడి కళానిలయం, కె. నాగరాజు స్నేహ ఆర్ట్స్ అకాడమీ, కవిత కూచిపూడి కవిత అకాడమీ, గొల్లపల్లి లలిత ధనలక్ష్మి లలితా ఫౌండేషన్, పోలదాస్ మహేష్ సంస్కృతి ఆర్ట్స్ అకాడమీ కర్నూల్, దగ్గుల జ్యోతిర్మయి వైష్ణవి నాట్యస్థల్ గోదావరిఖని తదితరులు పాల్గొని నాట్య కిన్నెర అవార్డు గ్రహీత రాజనాల నందితను అభినందించారు.

# బస్తీమే సవాల్ అంటున్న బిల్డింగ్ ఓనర్....

## నా ఇష్టం, నా రాజ్యం ఎవరు ఏం చేస్తారో చూస్తా







మలక్పేట్,మేజర్ న్యూస్: 250 గజల మీద 3ఫ్లోర్ పర్మిషన్ తీసుకోని 5 ఫ్లోర్ కట్టడం వలన ఈ బిల్డింగ్ ప్రక్కన వున్నా వాళ్ళు మలక్పేట్ సర్కిల్ no 6.లో కంప్లైంట్ వేయడం మరియు ప్రజావాణిలో కంప్లైంట్ వేయడం మరియు జిహెచ్ఎంసి హైదరాబాద్ కమిషనర్ తో కలిసి ఈ ఇల్లీగల్ బిల్డింగ్ గురించి చెప్పడం జరిగింది. అప్పుడే హైదరాబాద్ కమిషనర్ జిహెచ్ఎంసి మలక్పేట్ ఏసిపి గారికి ఈ ఇల్లీగల్ బిల్డింగ్ సీజ్ చేయాలని చెప్పడం జరిగింది. అప్పుడే ఏసిపి గజానంద్ గారు రంగంలో దిగడం, ఇక్కడ నుండి ఏసీపీకి బిల్డర్ కి యుద్ధం మొదలు కావడం జరిగింది. బిల్డర్ తరఫునుండి కొంతమంది పార్టీ లీడర్లు ఏసీపీ మీద హడావుడి చేయడం, ఏసీపీ గారికి పై అధికారుల మద్దతు ఉండకపోవడం ఎసిపి సింగిల్ గా మిగిలిపోవడం, మలక్పేట్ జిహెచ్ఎంసి ఏసిపికి తలనొప్పిగా మారిన ఈ అస్మాన్ ఘాట్ బిల్డింగ్ ఓనర్.

ఈ ఇల్లీగల్ బిల్డింగ్ మీద కొంతమంది కంప్లైంట్ వేయడం జరిగింది. ఈ ఇల్లీగల్ బిల్డింగ్ గురించి అక్కడ ఉన్న ప్రజలు కూడా ఏసిపి తోని కలిసి ఈ ఇల్లీగల్ బిల్డింగ్ ని సీజ్ చేయండి అని కోరడం జరిగింది. జిహెచ్ఎంసి ఎసిపి గారు ఎన్నోసార్లు ఈ బిల్డింగ్ పని ఆపాలని బిల్డింగ్ ఓనర్ (బిల్డర్) కీ ఎన్నోసార్లు చెప్పినా, బిల్డింగ్ ఓనరు పట్టించుకోకుండా నిర్మాణం చేయడం జరుగుతుంది.

ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఈ బిల్డింగ్ కాడ రావాలని అస్మాన్ ఘాట్ (సైదాబాద్) ప్రజలు కోరుకుంటున్నారు. నోట్... ఇంటి నంబర్,అడ్రస్, వ్రాయడం లేదు. అందుకోసం ఇంకా ఎంతోమంది ఈ ఇల్లీగల్ బిల్డింగ్ మీద కంప్లైంట్ వేస్తారని.

# గచ్చిబౌలిలో అక్రమ కట్టడాలు కూల్చివేసిన హైడ్రా..

## - సంధ్య కన్వెన్షన్‌లోని మినీ హాల్ కూల్చివేత... - పోలీసు బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలు నేలమట్టం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. ఈసారి గచ్చిబౌలి లోని అక్రమ కట్టడాలపై అధికారులు గురిపెట్టారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన కట్టిన భారీ భవనాలను నేలమట్టం చేశారు. మంగళవారం ఉదయాన్నే గచ్చిబౌలి చేరుకున్న అధికారులు.. సంధ్య కన్వెన్షన్ లో అక్రమంగా నిర్మించిన మినీ హాల్ ను కూల్చివేశారు. ఫుడ్ కోర్టును కూడా తొలగించారు. మూడు భారీ బుల్డోజర్ తో గచ్చిబౌలి లో కూల్చివేతలు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. కూల్చివేతలపై ఆందోళన చేస్తున్న వారిని అదుపు చేయడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.గచ్చిబౌలి సర్వే నంబర్ 124, 127లోని సుమారు 20 ఎకరాల్లో ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లేఅవుట్ వేసింది. ఇందులో 162 మంది ప్లాట్స్ కొనుగోలు చేశారు. సొసైటీ లేఅవుట్‌లో సంధ్యా కన్వెన్షన్ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇటీవల హైడ్రా కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా ఈ లేఅవుట్ లో రోడ్లు, పార్కులు, స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. తాజాగా ఈ అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టినట్లు వివరించారు. సంధ్య కన్వెన్షన్ లో అక్రమంగా నిర్మించిన వంటగదులు, రెస్ట్ రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు తెలిపారు.

# ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభి వృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. రూ 10 లక్షల రూపాయలతో స్నేహపురి కాలనీ (డాక్టర్ సైదయ్య హాస్పిటల్ సమీపంలో) పార్క్ లోపల ఓపెన్ జిమ్ ఏర్పాటు, అలాగే రూ 50 లక్షలతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య ఘనంగా కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదినం వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు కలిసి కోలన్ హనుమంత్ రెడ్డిని ఘనంగా శాలిబాతు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు సతీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాట : ఎమ్మెల్యే ముఠాగోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్మెట్ డివిజన్ నేషనల్ గల్లి మరియు వడ్డెర బస్తీ, పోచమ్మ బస్తి లలో పర్యటించి బస్తివాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ మరియు కలుషిత మంచినీరు సమస్య లను తొందరగా పరిష్కరించాలని పరిస్థితుల అనుకూలంగా పాత డ్రైనేజ్ మరియు మంచినీటి పైపు లైన్లను మార్చి కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, అస్లాం, నేత శీను, మాధవ్, అబ్బు బాయ్, కిషోర్, ఖలీల్, యూనిస్, రాజు, శీను, వెంకటేష్, చాంద్ భాయ్, ఆబేద్, ముక్రం, శేషు, సాయి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా... ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి 138 డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్ర మం ఘనంగా జరిగింది. శ్రీ ప్రసన్న ఆంజనే యస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా ఎం. యాదయ్య, కమిటీ సభ్యులుగా బి.ఉపేందర్ రావు, జి.ఆంజనేయులు, ఎం.పవన్ కుమార్, ఎస్.నిశాంత్ బాబు, ఏం.లక్ష్మికుమారి, ఎం. నాగరాజు లను నియమించారు. ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, దేవాలయ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ గౌడ్ అధ్య క్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతి థిగా హజరైన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్ మాట్లా డుతూ.. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు సూచన మేరకు ఈ కమి టీని నియమించినట్లు చెప్పారు. అదే విధం గా కాలనీలో ఏ సమస్యలు ఉన్నా తమకు తెలియజేస్తే, వాటిని మైనంపల్లి హన్మంత రావు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, నాయకులు బీకే శ్రీనివాస్, వెంకటే ష్, షకీల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో కోచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సమ్మర్ క్యాంపును విజయవంతంగా నిర్వహించేందుకుగాను ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం అధ్యక్షతన మంగళవారం చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ప్రత్యేకంగా వివిధ కోచ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహీనా బేగం కోచ్‌ల నుద్దేశించి మాట్లాడుతూ గౌరవ కోచ్‌లు, కాంప్లెక్స్ కోచ్‌ల్,పార్ట్‌టైమ్ కోచ్‌లు సమ్మర్ క్యాంపును విజయవంతంగా నిర్వహించి, అందరి ఆదరణను చూరగొనాలని ఆమె సూచించారు. కోచ్‌లు ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపులో కొత్తగా విద్యార్థులను చేర్పించాలని,కోచ్‌లందరు నిర్దేశించిన సమయం ప్రకారమే,సమ్మర్ క్యాంపును నిర్వహించాలని,సమయ పాలనలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వహించరాదని,డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను అమలుచేయాలని,కాంప్లెక్స్‌లను,గ్రౌండ్లను ప్రతి నిత్యం పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా,క్రీడలు నిర్వహించే పరిసరాలుకూడ పరిశుభ్రంగా ఉండేలా కోచ్‌లు తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని అసిస్టెంట్ డైరెక్టర్ రహీనా బేగం సూచించారు.

### సర్వే నంబర్లు 263 నుంచి 286 వరకు సర్వే నంబర్ లోని భూమిని

# నిషేదిత భూమిగా కొత్తగా నిషేదిత జాబితా చేర్చలేదు

### గోపన్ పల్లి భూములపై డిప్యూటీ కలెక్టర్ వివరణ

శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లి 127 నుంచి 173 వరకు ఉన్న సర్వే నంబర్లు 263 నుంచి 286 వరకు గల సర్వే నంబర్ లోని భూమిని ప్రస్తుత భూభారతి వెబ్ సైట్ నిషేదిత భూమిగా కొత్తగా చేర్చారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని,ఇది గత 20 సంవత్సరాలుగా ఉన్నదేనని శేరిలింగంపల్లి డెప్యూటీ కలెక్టర్ వెంకారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.2005 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పైన సర్వే నంబర్ ఉన్న భూమిని భూసేకరణ చట్టం సెక్షన్ 4 (1 ) ద్వారా ఐటీ పార్క్ స్థాపనకొరకు యోచిందదన్నారు.ఇందులో భాగంగానే నోటిఫికేషన్ నంబర్లు జి 1 /6979 /2004 ,జి 1 (6980 /2004 , జి 1 (6981 /2004 ),జి 1 (6982 /2004 ),జి 1 (6983 /2004 ),జి 1 (6984 /2004 ),జి 1 (6985 /2004 ),జి 1 (6986 /2004 ),జి 1 (6987 /2004 ) విడుదల చేయడం ద్వారా నిషేదిత భూమిగా పేర్కొన్నదని వివరణ ఇచ్చారు.తాజాగా కొన్ని ప్రసార సాధనాల్లో వస్తున్నట్లుగా ప్రస్తుతం ఎటువంటి కొత్త సర్వే నంబర్లను తాము నిషేదిత భూబి లిస్టులో చేర్చలేదని అప్పటి సర్వే నంబర్లనే కొనసాగించామన్నారు.

## ఈనెల 7వ తేదిన సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ఆపరేషన్ అభ్యాస్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఈనెల 7వ తేదిన సాయంత్రం 4.00గంటలకు హైదరాబాద్ నగరం(ఓ.ఆర్.ఆర్.లోపల) మొత్తం సైరన్లు ఆన్ చేయడం... ఇండస్ట్రీయల్ సైరన్లు,పోలీస్ మైకులు,(చౌరస్తాలవద్ద) వాహనాలు,ఫైర్ సైరన్లు మొదలైనవి సరిగ్గా సాయంత్రం 4.00 గంటలకు వినిపించాలి. పోలీస్,ఫైర్, మెడికల్,పరిశ్రమల శాఖలు అన్ని సైరన్లు నగరంలో ఒకేసారి రెండు నిమిషాలపాటు ప్రారంభం అవుతాయని నిర్ధారించాలి. ప్రజలు, వాలంటీర్లకు సూచనలు .... సైరన్ విన్న వెంటనే, వేగంగా కాని,శాంతంగా స్పందించాలి. తక్షణం ఆశ్రయం పొందడం,బహిరగ ప్రదేశాలనుంచి తప్పించుకుని,గట్టి భవనం లేదా షెల్టర్‌లోకి వెళ్లడం, పుకార్లను, నివారించాలి. అధికారిక సూచనలు మాత్రమే అనుసరించాలి. విద్యుత్,గ్యాస్, ఆఫ్ చేయండి,ఇంట్లో,ఉంటే ఎలక్ట్రిక్ పరికరాలు, గ్యాస్,స్టౌవ్స్,అగ్ని సంబంధిత పరికరాలను ఆఫ్ చేయాలి. సురక్షితం అయ్యేవరకు అక్కడే ఉండండి,అధికారులు ప్రమాదం తీరినట్టు ప్రకటించేవరకు మీ ఆశ్రయంలోనే ఉండాలి. బయట ఉంట దగ్గర్లో ఆశ్రయం లేకపోతే, తక్కువ ద్రపేశంలో పడి తలని కప్పుకోవాలి, తగినంత రక్షణ పొందేందుకు ప్రయత్నించాలి.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ భోర?డేని, డిప్యూటీ కమిషనర్ వి ప్రశాంతి లను మంగళవారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు



## ట్రాఫిక్ పోలీసులకు ఏండ వేడిమినుంచి ఉపశమనం కలిగించే ట్రాఫిక్ కిట్‌లను అందజేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మంగళవారం ప్రత్యేకంగా ట్రాఫిక్ నగర జాయింట్ కమీషనర్ జోయల్ దేవిస్,ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డ్,ట్రాఫిక్ డి.సి.పి.–2 ఎన్. ఆశోక్‌కుమార్,ఇతర ట్రాఫిక్ పోలీసులతోకల్సి నూతనంగా తీసుకువచ్చిన కొత్త టోపిలను ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. నగరంలో ముండుటెండ ల్లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ఏండ,వేడిమినుంచి తగిన ఉపశమనం కలిగిచేందుకుగాను నూతనంగా కొత్త ట్రాఫిక్ టోపిలను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అందజేశారు.

# గోషామహల్ నియోజకవర్గం అబ్జర్వర్లను కలిసి బయోడేటాను అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డా. అర్వల్లి శ్రీనివాస్ వంజరి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః తెలంగాణ కాంగ్రెస పార్టీ ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి. మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలమేరకు సోమవారం గాంధీ భవన్‌లో గోషామహల్ నియోజకవర్గం అబ్జర్వర్లుగా నియమితులైన వినోద్‌కుమార్,సౌజన్యగౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంకు సంబంధించి డివిజన్ల వారిగా తగిన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాంబాగ్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో అబ్జర్వర్లు ప్రత్యేకంగా సమావేశం అయి,వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో నియమితులైన డివిజన్ అధ్యక్షులు,కంటెస్ట్‌డ్ కార్పొరేటర్లు,తమ డివిజన్‌లోని ప్రతి కార్యర్తలతో ప్రత్యేకంగా సమావేశంను ఏర్పాటు చేసి,గ్రూపులకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కూడ పాల్గొనేవిధంగా నియోజకవర్గం అబ్జర్వర్లు తగిన చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకివెళ్ళి ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశవంలో టి.పి.సి.సి. నాయకులు సంజయ్‌కుమార్ యాదవ్,పి. రాంబాబు గౌడ్,దాసరి రాజ్‌కుమార్, యోగేంద్రనాథ్ ,ఇఫ్తేకార్ అలీ,డివిజన్ నాయకులు చంద్రమోహన్ యాదవ్,రాధాకృష్ణ, చేతన్‌కుమార్,మనోజ్‌కుమార్,బేగంబజార్ డివిజన్‌నుంచి పి.సి.సి. స్పోక్స్ పర్సన్ వికారాబాద్ జిల్లా అబ్జర్వర్ ఆర్. నరేందర్,సునీల్ జైస్వాల్,ఎస్.కె. ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ పరిధిలోని పలువురు లబ్ధి దారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను మల్కాజిగిరి మండల ఎమ్మార్వో సీతారాములుతో కలిసి కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ పంపిణీ చేశారు.
–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# పోచమ్మ ఆలయంలో మస్తాన్‌రెడ్డి ప్రత్యేక పూజలు





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వి.టిమ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. పోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ నిర్వాహకులు మస్తాన్‌రెడ్డిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వి.టీమ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ ముదిరాజ్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌యూత్ ప్రధాన కార్యదర్శి పల్లపు వేణు, రావుల మహేందర్, లడ్డు చందు, సురేందర్ రాము, జకీర్, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

## గోషామహల్ ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్‌లో రోడ్ సేఫ్ట్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవీస






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో సోమవారం నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవిస్ విచ్చేసి,"రోడ్డు సేఫ్ట్ సమ్మర్ క్యాంపు"ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ట్రాఫిక్ డి.సి.పి.-3ఆర్. వేంకటేశ్వర్లు, డి.సి.పి.-2 ఎన్. ఆశోక్‌కుమార్,అదనపు డి.సి.పి.-3 యు. రవీందర్‌రెడ్డి,ట్రాఫిక్ ఏ.సి.పి. డి. ధనలక్ష్మితోపాటు పలువురు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు, పోలీసులు పాల్గొన్నారు. ఈ క్యాంపులో 10ఏళ్ళనుంచి 15 ఏళ్ళ చిన్నారులు పాల్గొనవచ్చని,ఈ సమ్మర్ క్యాంపులో రోడ్డు సేఫ్ట్,డ్యాన్స్,మ్యూజిక్,పెయింటింగ్,హ్యాండ్‌రైటింగ్ ఇమ్‌ప్రూవ్‌మెంట్,పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా చిన్నారులకు తగిన అవగాహన కల్పిస్తున్నట్లు జాయింట్ సి.పి. జోయల్ డేవీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దిలీప్‌కుమార్,సరోజ్ బాల, ఆర్యన్,ఆనంద్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు

**-అందుకే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి -కులాలు, మతాలు అంటూ ఉద్వేషాలు రెచ్చగొడుతున్నారు**

**-ఏ రాజకీయ పార్టీ కూడా రాజ్యాంగాన్ని అమలుపరచడం లేదు -ఆవేదన వ్యక్తం చేసిన మేధావులు**

**-రాజ్యాంగంపై వర్క్‌షాప్ నిర్వహించిన దరువు అంజన్నను అభినందించిన మేధావులు**





కూకట్ పల్లి, మేజర్ న్యూస్:తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు ,పెద్ద ఎత్తున పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి గాయకులు దరువు అంజన్న ను వక్తలు అభినందిస్తూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని, కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే,సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని, ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్,సృజన హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, కవి గాయకులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్,సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, అంజి బాబు, కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ సాయి నగర్ కాలనీలో భారీ అగ్ని ప్రమాదం







హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గుడిసెల్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెంటనే కలెక్టర్, స్థానిక ఏం.ఆర్.ఓ, ఫైర్, వాటర్ వర్క్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు కూడా వెంటనే స్పందించి సకాలంలో ఫైర్ ఇంజన్ పంపించి ఎక్కువ అగ్నిప్రమాదం కాకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే సుధీ రెడ్డి బాధితులను పరామర్శించారు. తక్షణమే ప్రభుత్వం వారికి ఆర్థిక అవసరాల క్రింద వెంటనే 50,000 రూపాయలు, 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పునీత్‌ని అభినందించిన బండి రమేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం చిల్డ్రన్స్ క్యాంప్-2025 తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పునీత్ గెలుపొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ జే. బీ. ఎం. రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పునీత్ ని అభినందించడం జరిగింది. జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు- స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు 'తిట్లి యూనిట్లను' ఏర్పాటు చేస్తూ పిల్లల యొక్క లక్ష్యాలును సరదాగా, ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ ను కలవడం జరిగింది. సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎంఆర్‌ఎఫ్ , షాదీముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**- ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ విధానం - మాగంటి గోపీనాథ్**



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు చెందిన ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్న షాదీముభారక్, కళ్యాణలక్ష్మి లాంటి జనరంజక పథకాలు అమలు పరిచి కేసీఆర్ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్ష్యులు మాగంటి గోపీనాథ్ తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా డివిజన్‌కు చెందిన 5 మందికి అలాగే షాదీముభారక్, కళ్యాణలక్ష్మి పథకాంలో భాగంగా 24 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా మంగళవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండలం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నాగమణి, ఆ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , నేతలు జావిద్, దాసి శ్రీకాంత్, సయ్యద్ రసూల్, అజీం, బాలకృష్ణ , రాజు, నటరాజ్, కళ్యాణి, ప్రవీణ, లక్ష్మి, జూలేఖ, రజియా, బాలు తదితరులు పాల్గొన్నారు.